
# తనకు మాలిన ధర్మం

-శశిరేఖా లక్ష్మణన్



**నా** పేరు అనసూయ. వయస్సు అరవై ఏళ్ళు. ఒక కూతురు, ఒక కొడుకు. కూతురుకు పెళ్ళై ఇద్దరు పిల్లలు. కొడుక్కీ పెళ్ళై ఒక కూతురు. నా బిడ్డలంటే నాకు వల్లమాలిన ప్రేమ. ప్రతిక్షణం వారి బాగోగులు చూస్తూ వారిని అపురూపంగా పెంచాను. ఇంట్లో నా భర్త సంపాదన చాలా తక్కువ. నేను పెద్దగా చదువుకోలేదు.

అయినా ఖర్చులకుంటాయని సున్ని ఉండలు, జంతికలు, మైసూర్‌పాక్‌లు, వేరుశనగ బర్ఫీ చేసి షాపుల్లో అమ్మి కుటుంబం నడిపేదాన్ని. నా కూతురు సంతోషంగా ఉంది.

పెద్దగా ఇబ్బందులు లేని జీవితం. అప్పుడప్పుడు వచ్చిపోతూ ఉంటుంది. నా కొడుకు, కోడలు ఇద్దరూ ఆణిముత్యాలు. నన్ను అపురూపంగానే చూసుకునేవాళ్ళు.

"ఈ వయస్సులో ఈ పనులెందుకమ్మా" అని నా కొడుకు కృష్ణప్రసాద్ మందలించేవాడు.

"నా చేతనైనంతవరకు చేస్తారా! ఆ తర్వాత నేనే వదిలేస్తా!" అని సమాధానం చెప్పేదాన్ని.

నా కొడుక్కి కొన్ని ఆర్థిక ఇబ్బందులు. వాడికి సాయంగా ఉండాలని నేను సంపాదించింది ఇచ్చేదాన్ని. వాడు మొహమాటపడుతూనే తీసుకునేవాడు. నా కొడుకు అవడానికి కృష్ణప్రసాదే కానీ శ్రీరాముడంతటి ఉత్తముడు.

ఒక్క చెడ్డ అలవాటు లేదు. వీధిలో ఎవరైనా గొడవపడినా "అమ్మా! ఏంటలా బైట నిలబడ్డావ్? లోనికి రా!" అని పిలిచేవాడు. చాలా మృదు భాషి, అజాత శత్రువు అంటారే అలాంటి వాడు. మరి వాడిలో ఏ లోపమూ లేదా? అంటే ఉంది చంద్రునిలో మచ్చలా వాడికీ ఉంది ఓ లోపం. అది తనకు మాలిన ధర్మం.

ఎవరైనా కష్టాల్లో ఉన్నా, ఆపదలో ఉన్నా, సాయం కోరి వచ్చినా వెంటనే చేతనైన సాయం చేస్తాడు. అది డబ్బు రూపేణా కావచ్చు లేదా మాట సాయం కావచ్చు.

నేను 'వద్దు మొర్రో' అన్నా వినిపించుకోడు. చిన్నప్పటి నుండీ ఇదే వరుస.

చిన్న వయసులో స్నేహితులందరూ టైలర్ వాళ్ల ఇంటిముందు ఆడుకుంటుంటే వీడు ఆడుకునేవాడు. దీపావళి ముందు రోజులవి. అందరూ టపాసులు పేలుస్తున్నారు.

వీడు మా ఇంట్లోనే టపాసులు టైలర్ వాళ్లింటి అరుగుమీద కూర్చుని ఒక్కటొక్కటిగా పేలుస్తున్నాడు.

వాడి స్నేహితులు కొంచెం బీదవారు. దీపావళికి ముందు మాత్రమే టపాసులు కొంటారు.

వీడు నేనిచ్చే అర్థ, పావలా దాచుకుని ఆ పొదుపు చేసిన డబ్బులతో టపాసులు కొని అందరూ కలిసి వారం ముందునుంచే కాల్చేవాళ్లు.

ఉన్నట్టుండి టైలర్ వీరేశం ఇంట్లో నుండి చింతనిప్పుల్లాంటి కళ్లతో బైటకి వచ్చాడు.

అతను వచ్చే అలికిడికి అందరు పిల్లలు 'పోలో'మంటూ చెదరిపోయారు.

మా వాడు దొరికిపోయాడు. నిద్ర చెడగొట్టాడని మా ప్రసాదు బాగా దెబ్బలు తిన్నాడు.

ఆనక గదిలో పెట్టి తాళం వేసాడు. నేను కోపంతో చెడామడా తిట్టి మా వాడ్ని విడిపించాను. అప్పుడు వాడికి పదేళ్లు.

అప్పట్నుంచి ఇప్పటివరకూ ఇరవై ఏళ్లుగా వాడి తనకు మాలిన ధర్మం వల్ల నాకు తలనొప్పి మరి.

ఆ తర్వాత కొంచెం చదివే రోజుల్లో వాడికి మోపెడ్ కొనిచ్చాను కాలేజ్‌కు త్వరగా వెళతాడని.

దారిలో ఎవరన్నా కూర్చుని ఉంటే ఎక్కడికెళ్లాలో అడిగి కనుక్కుని వారిని దింపవలసిన చోటు వెళ్ళే దారిలో ఉంటే లిఫ్ట్ ఇచ్చి దింపేవాడు.

ఎవరన్నా ముసలివాళ్ళు ఆకలితో అన్నం అడిగితే నేను పంపిన క్యారేజిలోని సాంబారన్నంలో నుండి కొంత ఇచ్చేవాడు కూరతో సహా.


అందుకే రోజూ ఇద్దరికి సరిపడేలా క్యారేజ్ కట్టేదాన్ని. నేను చిరుతిళ్లకని ఇచ్చే డబ్బు ఎవరికోసమో ఖర్చు పెట్టేవాడు.

ఒకరోజు నేను రెండు షర్టులు కొనిస్తే ఒకటి వాడి స్నేహితుడికిచ్చేసాడు. దాంతో ఒళ్లు మండి తిట్టేసాను.

"మరీ ఇంత దానగుణం పనికిరాదు. గొప్ప గొప్ప ధనవంతులు కూడా కొంత డబ్బు దస్కం ఉంచుకుని మిగిలినదే ధర్మం చేస్తారు. నీలా సగానికి సగం ధర్మం చేయరు" కష్టపడి కోపం తెచ్చుకుని అన్నాను. మా వాడిని చూస్తే నాకు కోపం రాదు మరి. అంత ఇష్టం వాడంటే నాకు.


దానికి వాడు ఎప్పట్లానే నవ్వుతూ "వాడు చాలా పేదవాడు అమ్మా! ఇంటినుండి పంపే డబ్బులు ఫీజుకే సరిపోతాయి. నేనిచ్చిన షర్ట్ వాడికున్న జతలలో నాలుగోదంటే చూడు. ఒకరికి ఇవ్వడంలో ఉన్న సంతోషం మనం మనకే ఖర్చు చేయడంలో రాదు"

వీడు మారడు. కోడలు అమృత భర్తకు తగిన భార్య. వాడేమంటే అదే



## తప్పదు మరి

బెంగాలీభామ మధురిమ మెల్ల మెల్లగా టాలీవుడ్‌లో నలుగురి దృష్టినీ ఆకట్టుకుంటోంది. తెరపై అందాల్ని ఆరేయడంలోనూ పెద్దగా అభ్యంతరాలు చెప్పని మధురిమకి స్వతహాగా మాత్రం చాలా లైట్‌గా వుండే దుస్తులు వేసుకోవడమే ఇష్టం అంటుంది. మరీ హెవీగా డ్రెసప్ కావడం తనకి నచ్చదని, కాకపోతే సినిమాల్లో నటించేటప్పుడు పాత్రకి అనుగుణంగా డ్రెస్సింగ్ చేసుకోవడం తప్పదని చెబుతుంది.



అన్నట్లుంటుంది.

వాడి చదువై ఉద్యోగంలో చేరగానే మాకన్నా ఉన్నత వర్గం నుండి తను వచ్చింది ఇంటి కోడలిగా. పెళ్లై అయిదేళ్లయింది మా వాడికి.

ఇప్పటికీ అప్పుడప్పుడు తెలిసిన వారికి, అవసరంలో ఉన్న వారికి సాయం చేసే వాడి నైజం మారలేదు.

***

ఎప్పట్లానే ఆఫీసుకు మోపెడ్ మీద వెళ్తుండగా జరిగిందా సంఘటన.

ఎదురుగా ఓ పల్లెటూరి బైతు. పంచె, కండువా, తెల్లటి షర్ట్‌తో లిఫ్ట్ అడిగాడు మా వాడిని.

మా వాడు లిఫ్ట్ ఇచ్చాడు. దారిలో పోలీస మా వాడిని ఆపాడు.

లైసెన్స్, ఆర్.సి. బుక్ అన్నీ చెక్ చేసాడు.

పల్లెటూరి బైతు చేతిలోని సంచిని చెక్ చేయబోయాడా ట్రాఫిక్ పోలీస్.

"ఇది నాది కాదండీ! ఈ అబ్బాయి చేతిలోని సంచీ నాకిచ్చి పట్టుకోమంటే పట్టుకుని, లిఫ్ట్ ఇస్తే వెనకాల కూర్చున్నానంతే!" ఆ ఆసామి మాటలకి మా కృష్ణప్రసాద్ గతుక్కుమన్నాడు.

"లేదు సార్! ఇది ఆయన సంచే! నేను అతనికి ఫ్రీ లిఫ్ట్ ఇస్తున్నానంతే. ఆయన ఎందుకలా అబద్ధం చెబుతున్నాడో అర్థం కావడం లేదు" అయోమయంగా అన్నాడుట మా కృష్ణుడు.

"ఎవరిదో ఏంటో ఇప్పుడే తేలుతుంది!" లాఠీతో మోపెడ్ పక్కనున్న తారురోడ్డుపై ఒక్క దెబ్బవేసి సంచిని క్రింద తలక్రిందులుగా వేలాడదీసాడు. జలజలమంటూ తెల్లటి గంజాయి పొట్లాలు.

కృష్ణప్రసాద్ పై ప్రాణాలు పైనే పోయాయి.

తనకేమీ తెలీదని నెత్తీనోరు బాదుకున్నాడు. చుట్టూ నిమిషాల్లో వందల కొద్దీ జనం గుంపుగా చేరిపోయారు. అందరిలో ఒకటే కుతూహలం ఏం జరుగుతుందోనని. కృష్ణప్రసాద్ తను పనిచేసే ఐడెంటిటీ కార్డు తన కంపెనీ మేనేజర్ సెల్ నెంబర్ ఇచ్చి మాట్లాడి తన కాండక్ట్ గురించి తెలుసుకోమన్నాడు.

అరగంట కంపెనీ యజమానితో సహా అందరినీ కృష్ణప్రసాద్ గురించి విచారించి అడ్రస్ రాసుకుని ఇలా అపరిచితులకు లిఫ్ట్ ఇవ్వడం ప్రాణాలకే ప్రమాదమని వారించాడు ట్రాఫిక్ పోలీస్.

తర్వాత ఆ సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి విచారణకు పంపాడు ఆ పోలీస్.

'బ్రతుకు జీవుడా!' అనుకుని మా కృష్ణప్రసాద్ ఇంటిదారి పట్టి విషయమంతా చెప్పి నా చేత ముక్క చివాట్లు తిన్నాడు.

***

ముప్పై ఏళ్లు వచ్చాయి వాడికి. అయినా ఇన్ని సమస్యలెదురైనా తన నైజం మానలేదు.

పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతోనే పోతాయంటారు. అది ఇదేనేమో.

కొన్నాళ్ళ తర్వాత ఈ విషయమై నాకూ మా వాడికి చిన్న వాగ్వివాదం.

"ఆ ట్రాఫిక్ పోలీస్ మంచివాడు కాబట్టి నిన్ను నమ్మి వదిలి పెట్టాడు. లేకుంటే ఈపాటికి నీవింకా కటకటాల్లో ఉండేవాడివి" చిరుకోపంగా అన్నాను.

దానికి వాడేమన్నాడో తెలుసా?


"అమ్మా! ఒక చిన్న సంఘటనతో అన్నీ అలానే జరుగుతాయని ఎందుకనుకోవాలి?"

నా ముఖం కోపంతో మొటమొటలాడింది.

"నేను అత్యవసరంలో ఉన్నవాళ్ళకి నా చేతనైనంతలో సాయం చేస్తాను. చెప్పలేము రేపు నాకే ఏదైనా ఆపద వస్తే ఈ చేసిన సాయం ఆదుకుంటుంది. మనిషన్నాక మానవత్వం ఉండాలి. నేను సాయం చేసిన అందరూ ఎప్పుడో ఒకప్పుడు నన్ను తలచకుండా ఉండరు. పోయేముందు మన వెంట వచ్చేది బంధుమిత్రులు కొంతదూరం వరకే. పోయిన తర్వాత భూమిలో నిలిచేది మనం చేసిన మంచీ చెడు మాత్రమే. పోయిన తర్వాత మన వెంట వచ్చేది పాపపుణ్యాలు మాత్రమే. నీ కొడుకు చేసే పుణ్యాల వల్ల తెలియక చేసే కొన్ని పాపాలు పరిహారమవుతాయి"

ముప్పై ఏళ్లకే ఆరవై ఏళ్ల వృద్ధుడిలా నాకు నీతులు చెబుతున్న నా కొడుక్కి ఎవరు చెబుతారు...తనకు మాలిన ధర్మం వద్దని.

★



## సూర్యశక్తి

సూర్యుడిమీద సెకనుకి 90 లక్షల టన్నుల వాయువులు మండుతాయిట! సూర్యగోళం పూర్తిగా మండిపోయి అంతరించిపోవటానికి 1,000 కోట్ల సంవత్సరాలు పడుతుందిట!

**-తటవర్తి**

